

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 4 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5


# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## జెండా ఊపి 5కే రన్ ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ..




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:** 18 ఏళ్లు నిండిన వారంతా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పిలుపు నిచ్చారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో 5 కే రన్ నిర్వహించారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి జండా ఊపి 5కే రన్ ప్రారంభించారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ఈ 5కే రన్ సాగింది. వివిధ శాఖల అధికారులతో పాటు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాము లయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతీ పౌరునికి సమాన విలువ కలిగిన ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పిం చిందని, ఎన్నికల్లో వయస్సు అర్హత, ఓటరు జాబి తాలో పేరు గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు. పోలింగ్ శాతం పెంచేం దుకు కళాజాత, ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మిగతా 2లో..

## తల్లి మందలించిందని

# యువతి ఆత్మహత్య

**టేకులపల్లి, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:** తల్లి మందలించిందని యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం మండలంలోని బోడు పంచాయితీకీ చెందిన కల్తీ శ్రీవల్లి (16) ని గ్రామంలో జరిగే పెళ్లికి వెళ్లవద్దని తల్లి మందలిం చడంతో మనస్థాపానికి గురై ఎవరు లేని సమయంలో ఒక పురుగుల మందు ఆత్మహత్య తాగి యువతి ఆత్మహత్య చేసుకుంది. బోడు ఎస్సై పి. శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.








## అశ్వారావుపేట బస్టాండ్...

# దుర్గంధ భరితం

2 లో

**దుర్గంధం వెదజల్లుతోంది..**

**వాసన భరించలేకపోతున్న ప్రయాణికులు**

**ఆదాయంలో ఘనం....**

**కనీస సౌకర్యాలలో శూన్యం**

**స్థానిక ఎమ్మెల్యే సూచనలను...**

**కనీసం పరిగణలోకి తీసుకోని అధికారులు**

■ అశ్వారావుపేట, ప్రజాజ్యోతి

నియోజకవర్గ కేంద్రం... తెలంగాణ రాష్ట్ర గుమ్మం.. రెండు రాష్ట్రాల బస్సులు పదుల సంఖ్యలో నిత్యం రవాణా... వందల మంది ప్రయాణికులు ప్రయాణించే రవాణా కేంద్రం.. అటువంటి అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ అసౌకర్యాలు, అపరిశుభ్రత నడుమ కొట్టుమిట్టాడుతోంది. ఆర్టీసీ బస్టాండులో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లు, వాటి నుండి వచ్చే కలుషిత నీరు బయట ప్రాంతాలను చుట్టుముట్టి దుర్గంధం వెదజల్లటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులకు కనీసం తాగునీరు లేకపోగా నీటి కుళాయిలు కూడా శిథిలమయ్యాయి. ఆవరణం మొత్తం చెత్త, చెదారంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.

# అశ్వారావుపేట బస్టాండ్ దుర్గంధ భరితం

దుర్గంధం వెదజల్లుతోంది..

వాసన భరించలేకపోతున్న ప్రయాణికులు

ఆదాయంలో ఘనం....

కనీస సౌకర్యాలలో శూన్యం

స్థానిక ఎమ్మెల్యే సూచనలను...

కనీసం పరిగణలోకి తీసుకోని అధికారులు

*అశ్వారావుపేట, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:* నియోజకవర్గ కేంద్రం... తెలంగాణ రాష్ట్ర గుమ్మం.. రెండు రాష్ట్రాల బస్సులు పదుల సంఖ్యలో నిత్యం రవాణా... వందల మంది ప్రయాణికులు ప్రయాణించే రవాణా కేంద్రం.. అటువంటి అశ్వారావుపేట ఆర్టీసీ బస్టాండ్ అసౌకర్యాలు, అపరిశుభ్రత నడుమ కొట్టు మిట్టాడుతోంది. ఆర్టీసీ బస్టాండులో అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లు, వాటి నుండి వచ్చే కలుషిత నీరు బయట ప్రాంతాలను చుట్టుముట్టి దుర్గంధం వెదజల్లటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణికులకు కనీసం తాగునీరు లేకపోగా నీటి కుళాయిలు కూడా శిథిల



మయ్యాయి. ఆవరణం మొత్తం చెత్త, చెదారంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. ఇక మరుగుదొడ్లు అయితే కనీస శుభ్రత లేక కంపు కొడుతున్నాయి. దీంతో ప్రయాణికులు చీదరించు కుంటున్నారు. బస్టాండ్ స్థలాలను అద్దెలకు ఇస్తూ సంపాదనపై పెట్టిన దృష్టిని ..అధికారులు బస్టాండ్ పరిశుభ్రతపై పెట్టట్లేదని ప్రయాణికులు స్థానికులు మండి పడుతున్నారు. బస్టాండ్ పరిసరాలపై, పరిశుభ్రతపై కనీసం అధికారులు దృష్టి పెట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి బస్టాండులో సౌకర్యాలు కల్పించడంతోపాటు పరిశుభ్రత ఉండేలా చూడాలని స్థానికులతోపాటు ప్రయాణికులు కోరుతున్నారు.

**సారు చెప్పిందేంటి ...అధికారులు చేస్తుందేంటి**

స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శాసనసభ్యులుగా ఎన్నికైన మూడు నెలల్లోనే రెండుసార్లు అశ్వారావుపేట బస్టాండ్ ను పరిశీలించిన పరిసరాల పరిశుభ్రత.. ప్రయాణికులకు కావలసిన కనీస సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కానీ ఆర్టీసీ అధికారులు ఆయన సూచనలు, సలహాలపై కనీసం పరిశీలనకు కూడా పెట్టనట్లు తెలుస్తుంది.. కనీస సౌకర్యాలు సంగతి దేవుడెరుగు.. ఇంతకు ముందు ఉన్న అరాకొరా సౌకర్యాలే కష్టమై మరుగుదొడ్ల నుంచి బయటికి వచ్చే మురుగునీటితో ప్రతినిత్యం దుర్వాసన.. దుర్గంధం వెదజల్లడంతో ప్రయాణికులు బస్టాండ్ లో నిలవలేక పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల పరిశుభ్రత పై ఎమ్మెల్యే జారే చేసిన సూచనలను పరిగణంలోకి తీసుకుంటారో లేదో వేచి చూద్దాం..

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అర్హులైన వారందరు ఓటు హక్కు వినియోగించుకోవాలి అన్నారు. ఎన్నికల నేపథ్యంలో స్వీప్ లో భాగం గా వాక్ టూ పోలింగ్ బూత్, ఓటు వినియోగం, ప్రాముఖ్యత తెలియ జేసేందుకు జిల్లా వ్యాప్తంగా అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. 2024, ఏప్రిల్ 1 వరకు 18 ఏళ్ళు నిండిన వారంతా ఏప్రిల్ 15లోగా తమ వివరాలను నమోదు చేసుకొని నూతన ఓటరు కార్డు పొందాలని కోరారు. జిల్లాలో దివ్యాం గులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లు ఓటు




వేసేలా ప్రోత్సహిస్తు న్నామన్నారు. అనంతరం అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యా చందన, ఏ ఆర్ ఓ కాశయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా యువజన మరియు క్రీడలు శాఖ అధి కారి పరంధామరెడ్డి, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య, తూనికలు మరియు కొలతల శాఖ అధికారి మనోహర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా పరిపాలన అధి కారి గన్య, ఎన్నికల సూపరింటెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, యువతి, యువకులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి - జిల్లా కలెక్టర్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:* వచ్చే పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అన్నారు. బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూరాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈవీఎం మొదటి దశర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో పినపాక-250, ఇల్లందు-242,





కొత్తగూడెం-253, అశ్వారావుపేట-184 మరియు భద్రాచలం-180 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1109 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 1502(BUs), 1582 (CUs) ఈవీఎం మరియు 1618 (VVPATs) అందుబాటులో ఉన్నవి మొదటి రాండమైజేషన్ ప్రక్రియలో భాగంగా 1385(BUs), 1385 (CUs) ఈవీఎం మరియు 1551 (VVPATs) లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమి షన్ మార్గదర్శకాలు ప్రకారం అదనం గా ఈవీఎం కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఓటర్లను మద్యం మనీతో ప్రలోభాలకు గురి చేస్తే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచుతా మన్నారు. 100 నిమిషాల్లో ఎన్నికల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కును నమోదు చేసుకునే లాగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెంట్లు ధారా ప్రసాద్, రంగ ప్రసాద్, ఎన్ఐసీ సుశీల్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఆమ్ ఆద్మీ పార్టీ రాంబాబు, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, బహుజన్ సమాజ్ పార్టీ ఎర్ర కామేష్, సిపిఎం పార్టీయు నాగేశ్వరరావు,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్ మరియు పాల్గొన్నారు.

## నూకల రంగారావు కు ప్రముఖుల పరామర్శ

*పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:* పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ను పలువురు జాతీయ, రాష్ట్ర నాయకులు పరామర్శించారు. నూకల రంగారావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే. కాగా ఈ సందర్భంగా రంగారావు ను ఆంధ్రాపోరి సినిమా దర్శకులు రాజ్ మాదిరాజు, టి.ఎల్.సి.ఏ. న్యూయార్క్ వైస్ ప్రెసిడెంట్ రామ్ శెట్టి సుమంత్, రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు పండిత్ సుభాష్ బిహారి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.వి.ప్రసాద్, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దయానందరావు లు బుధవారం ఫోన్ ద్వారా పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## వంకాయలపాటి మురళీకృష్ణ దశదిన కర్మల్లో పాల్గొన్న కొత్వాల



*పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:* పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ వంకాయలపాటి మురళీకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్పనగర్ లో బుధవారం జరిగిన దశదిన కర్మల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నల్లమల్ల సత్యం, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, కొత్తపల్లి సోమయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, గొర్రెపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తున్న ఏడుగురు బైండోవర్



*టేకులపల్లి, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:* మండలంలోని బద్దుతండా, బొమ్మనపల్లి, మద్రాస్ తండాలలో గుడుంబా తయారు చేస్తున్న, విక్రయాలు కొనసాగిస్తున్న వారిపై దాడులు చేసి ఏడుగురిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు డిప్యూటీ తహసిల్దార్ ముత్తయ్య ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై అచ్చారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*టేకులపల్లి, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:* వరి ధాన్యం సేకరణకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసీఎస్ మానిటరింగ్ అధికారి సిహెచ్ కుమారి కోరారు. బుధవారం బొమ్మనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 2 దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఏ గ్రేడ్ రకం క్వింటాకు రూ. 2203, సాధారణ రకం క్వింటాకు రూ. 2183 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ హీరాలాల్, బి. హుస్సేన్, సంఘ సెక్రటరీ పి. ప్రేమాచారి, స్టాఫ్ అసిస్టెంట్ కె. వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

**అశ్వారావుపేట, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండల బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నమని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి మండల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రాచలం రోడ్డులోని ఆయిల్ ఫామ్ తోటలో మండల విస్తృతస్థాయి సమావేశం జరగనున్నదని, ప్రతి కార్యకర్త పాల్గొని బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేయుచున్న నామా నాగేశ్వరరావు గెలుపుకు కృషి చేసేందుకు, అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర ,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, జూపల్లి రమణా రావు,మందపాటి రాజమోహన్ రెడ్డి, తాడేపల్లిరవి, కలకోటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్‌ను ఘనంగా సన్మానించిన (హెచ్-142) యూనియన్

**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి రామారావు ఆధ్వర్యంలో బుధవారం కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల కేటీపీఎస్ 7వ దశకు విద్యుత్ ఉత్పత్తి లో అత్యధిక (పీల్ఫ్ )ను నమోదు చేసి జాతీయ స్థాయిలో రెండవ స్థానం, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించటం పట్ల సంతోషాన్ని తెలుపుతూ..ముందుగా శాలువా తో సత్కరించి మొక్కను బహుకరించారు. తరువాత జరిగిన కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మాట్లాడుతూ.. ఈ విజయం వెనుక కేటీపీఎస్ కార్మికులు, ఉద్యోగులు, ఆర్టిజన్స్ కృషి మరువలేనిది అని ఉఘటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాసచారీ, డి సత్యారాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, తొల్లెం కోటేశ్వరరావు, ఉపేందర్, రాములు, బాబురావు, మధు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దు

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

ఎన్నికల నిబంధలు పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయొద్దని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పొలిసు, ఎన్నికల శాఖ అధికారులను కోరారు. నగదు లావాదేవీల విషయంలో పొలిసు, ఈసీ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తుండటంతో బుధవారం క్యాంపుకార్యాలంలో కొత్తగూడెం మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యాపారులు ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం అందించి తమ ఇబ్బందులలు వివరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వ్యాపారం చేసుకున్న అనంతరం వచ్చిన డబ్బులను మరుసటిరోజు బ్యాంకులో జమచేయడం వ్యాపారుల నిత్య ప్రక్రియఅని, ఎన్నికల నియమాల పేరుతో పోలీసులు, ఈసీ అధికారులు అత్యుత్సహం ప్రదర్శిస్తూ వ్యాపారుల డబ్బులను సీజ్ చేస్తున్నారని, డబ్బులతో బ్యాంకుకు వెళ్లినవారిని సైతం బైటకు పిలిచి సీజ్ చేస్తున్న సంఘటలలు చోటుచేసుకుంటున్నాయని ఇది సరైందికాదన్నారు.

ఆధారాలు చూపినప్పటికీ డబ్బులు తిరిగి ఇచ్చేపరిస్థితి లేకుండా పోతోందని, ఈ విషయంలో వ్యాపారులకు మినహాయింపు ఇవ్వాలని, అనుమానం ఉంటే అక్కడికక్కడే పాత్రలు పరిశీలించాలని కోరారు.

ఎమ్మెల్యేను కలిసినవారిలో ఛాంబర్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కంభంపాటి రవి, ఉపాధ్యక్షులు అశోక్ రాఠీ, జాయింట్ సెక్రటరీ పల్లపోతు సాయి, మాజీ ఛాంబర్ కన్వీనర్ గుడాల అచ్యుతం, సభ్యులు పల్లపోతు ప్రేమసాయి, ముక్కా కనకేస్వరరావు, రాంకుమార్ శారద, నారాయణ్ దాస్, గోపాల్ పంచార్య, కూర శ్రీధర్, ,బ్రిజ్ లాల్ అగర్వాల్మ, హేష్ గోయల్, పెమ్మసాని అనీల్, విజయ్ రాఠీ తదితరులు ఉన్నారు.

# ఐఎన్‌టియుసి ఓసి-4 పిట్ కార్యదర్శిగా పి.మల్లేష్

**మణుగూరు రూరల్, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి ఓసి-4 పిట్ కార్యదర్శిగా పి మల్లేష్, అసిస్టెంట్ కార్యదర్శిగా సందీప్ లను ఎంపిక చేసినట్లుగా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఎస్సిఎంఎల్యు ,ఐఎన్టియు సి) ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, కార్యదర్శి సిల్వేరు గట్టయ్య యాదవ్ లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం నాడు ఓసి-4 గని మేనేజర్ రమణారెడ్డి ని కలిసి ఓసి-4 పిట్ నూతన బాధ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి కార్మికులు ఏ నమ్మకం తో అయితే తమపై విశ్వాసముంచి ఐఎన్టియుసి ని గెలిపించారో అట్టి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సింగరేణి యాజమాన్యానికి కార్మికులకు ఒక వారధిగా పనిచేస్తామని సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సంస్థ పురోగతికి పాటుపడతామని వారు అన్నారు. వేసవి అత్యధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఓసి-4 పర్మినెంట్ కార్మికులతో పాటు ఓబి కంపెనీలలో దుమ్ము ధూళి నివారణ చర్యలతో పాటు కార్మికులకు వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని ప్రమాదాల నివారణకై రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ పాటుపడేలా కార్మికులు రక్షణ పై అవగాహన కల్పించాలని ప్రతిష్ట రక్షణ చర్యలు చేపటాలని ఓబి కంపెనీలలో ఓబి వర్కర్ సంక్షేమ చర్యలు చేపట్టాలని కార్మికులు ఎదుర్కొనే పలు సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సైట్ ఆఫీస్ వద్ద ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని వారు యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమంలో భాగంగా నూతన మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రమణ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ నాయకులు షాబుద్దీన్, నాయుడు విద్య పాక శ్రీనివాస్, సూరపాక రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకం : ఎంపీడీవో




**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమైనదని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి సూచించారు. బుధవారం పాల్వంచ మండల పరిధి నాగారం, రంగాపురం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి పనుల వద్ద కూలీలకు ఓటు హక్కు ప్రాధాన్యత ను వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిష్పక్షపాతంగా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా కుల, మతాలకు అతీతంగా వినియోగించు ఉంటామని వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోరండ్ల రంగా, గ్రామ పంచాయతీ కార్యదర్శులు దుర్గరావు, మౌనిక, క్షేత్ర, సాంకేతిక సహాయకులు వీరన్న, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బ్యూటిషన్ కోర్సును ఏర్పాటు చేయడం సంతోషకరం



**ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

ప్రతమ్ కమ్యూనిటీ స్కిల్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో బ్లూ మూన్స్ బ్యూటీ పార్లర్ లో ఉచిత బ్యూటిషన్ కోర్సు ఏర్పాటు చేయడం సంతోషకరమని టిడిపి ఇల్లందు నియోజకవర్గ కో - ఆర్డినేటర్ ముద్రగడ వంశీ కోరారు. బుధవారం స్టేట్ బ్యాంక్ సమీపంలో గల బ్లూ మూన్స్ బ్యూటీ పార్లర్ నందు ఉచిత బ్యూటిషన్ కోర్సు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల పాటు మహిళలకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇలాంటి కోర్సుల వల్ల మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లయ్య,ట్రైనర్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులు మందపాటి జగన్నాథ రాజుకు సిపిఐ ఘన నివాళి



**మణుగూరు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

మండల సీనియర్ పాత్రికేయులు మందపాటి జగన్నాథరాజు దినకర్మలు బుధవారం శివలింగపురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు మండల పట్టణ కార్యదర్శిలు జంగం మోహన్ రావు, దుర్గ్యాల సుధాకర్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు ,భీమా తదితరులు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై చర్యలేవి..!?

**- ఆధారాలతో ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్నా చర్యలు శూన్యం**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:** ఎన్నికల కోడ్ ఉల్లంఘించి సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది యెర్రా కామేష్ అధికారులను ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 16వ తేదీ నుండి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ ఇవేమీ తనకు పట్టనట్లు గత నెల 23వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎన్నికల నిబంధనలను అతిక్రమించి పాల్వంచ మండల పరిధిలోని తోగ్గూడెం, జగన్నాథపురం గ్రామాల్లో అనుమతులు లేకుండా సమావేశాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆధారాలతో సహా అసిస్టెంట్ ఎన్నికల అధికారి అయిన ఆర్డీఓకు, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కు, పార్లమెంట్ ఎన్నికల అధికారి ఖమ్మం కలెక్టర్ కు, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఎలక్షన్స్ కమిషన్ ఆఫ్ ఇండియా కు పేపర్ క్లిపింగ్స్, ఫోటోలతో సహా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోకపోవడంలోని ఆంతర్యమేంటని ప్రశ్నించారు. అధికారులు తక్షణమే స్పందించి ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే పై, సిపిఐ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, కాటబోయిన వసుంధర, ఎజ్జల సురేష్, సిర్ల మణిసాయి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు కావలసిన సౌకర్యాలను కల్పించండి

**- జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి వసంత్ పాటిల్ ను కలిసిన బార్ అసోసియేషన్**



**అశ్వారావుపేట, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

దమ్మపేటలో ఏర్పాటు చేసిన కోర్టుకు కనీస సౌకర్యాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి వసంత్ పాటిల్ ను దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు బుధవారం ఆయన కలిసి వినతి పత్రం అందించారు.. నూతనంగా కోర్టు ఏర్పడడం, అసోసియేషన్ కార్యవర్గం ఏర్పడడంతో జడ్జి వసంత్ పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దమ్మపేట కోర్టుకు రెగ్యులర్ జడ్జిను నియమించాల్సిందిగా వినతిపత్రం సమర్పించి, పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అనంతరం నూతనంగా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన లక్కినేని సత్యనారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్, జనరల్ సెక్రెటరీ గొంది మురళీమోహన్, ఉపాధ్యక్షులు ముప్పిడి శ్యామ్ సుధాకర్, సెక్రటరీ లక్కినేని నరేంద్రబాబు, ట్రెజరర్ బాలరాజు, లైబ్రరీ సెక్రెటరీ తుమ్మ రాంబాబు ,తదితరులు పాల్గొన్నారు

# ఉగాది ఉత్సవాలను జయప్రదం చేయండి : రాజు గౌడ్

**- ఉగాది ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ**



**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

ప్రజలు, కళాకారులు, కళా అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఉగాది ఉత్సవాలను జయప్రదం చేయాలని పాల్వంచ కళాపరిషత్ అధ్యక్షుడు మంతపూరి రాజు గౌడ్ కోరారు. పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరగనున్న ఉగాది ఉత్సవాల బ్రోచర్ ను పాల్వంచ కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు కమిటీ సభ్యులతో కలిసి తమ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 20 సంవత్సరాలుగా ఉగాది ఉత్సవాలను నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా అంతే ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. పాల్వంచ పట్టణంలోని వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఈ నెల 9,10,11 తేదీలలో నిర్వహించనున్న ఉగాది ఉత్సవాల్లో జానపద నృత్యాలు, భరతనాట్యం, హాస్యవల్లరి, ఫైర్ డాన్స్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం లాంటి కార్యక్రమాలు ఖమ్మం, వరంగల్, విజయవాడ ప్రాంతాల కళాకారులతో పాటు స్థానిక కళాకారుల చే ప్రదర్శనలు ఏర్పాటు చేసామని ఆయన తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్వంచ కళా పరిషత్ ఉపాధ్యక్షుడు డాక్టర్ నామా బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ప్రముఖ నవలా రచయిత శిరాంశెట్టి కాంతారావు, టి. లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నూకల రంగారావును పరామర్శించిన రంగాకిరణ్



**పాల్వంచ, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి :** ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు ను భద్రాద్రి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కెవి రంగాకిరణ్ పరామర్శించారు. బుధవారం ఉదయం పాల్వంచ పట్టణంలోని నూకల రంగారావు స్వగృహానికి చేరుకొని వారి ఆరోగ్యంతో పాటు ప్రమాదం జరిగిన తీరును రంగారావును అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వేసవి అండ.. మట్టి కుండ....!

**-వేడిమికి ఉపశమనం**

**-అంతకంతకు ఆదరణ**



**ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

భానుడి భగభగలతో వేసవి తాపం వచ్చింది. మండే ఎండకు చల్లటి నీరు ప్రతి ఒక్కరికి కావాల్సింది. చల్లటి మంచినీటి కొరకు ప్రతి ఒక్కరూ మట్టికుండను కొనాల్సిందే... వాతావరణ మార్పుల ప్రభావంతో పగలంతా ఎండలు, ఉక్కపోతగా ఉంటూ తెల్లవారుజామున చలిగాలులు వీస్తున్నాయి.. మట్టి కుండలోని నీరు ఫ్రిజ్ లోని నీటి కన్నా ఎంతో శ్రేయస్కరం.. వేసవి తాపం నుండి దాహార్తిని తీర్చుకోవడానికి కుండలు ఎంతగానో ఉపయోగపడతాయి. గతంలో మన పూర్వీకులు ఎక్కువగా మట్టి కుండల్లోనే వంటలు ఉండేవారు. నిరుపేదలకు కుండలే ఫ్రిజ్ లాగా ఉపయోగపడుతూ ఇప్పటికీ పల్లెల్లో మట్టి కుండల్లోనే నీటిని తాగుతారు. వేసవి కాలం మొత్తం దాహార్తి కోసం మట్టి కుండల్లో నీటితో సేదతీరుతూ కాలాన్ని వెళ్లదీస్తుంటారు. ఫ్రిజ్ ల్లో అయితే ఉష్ణోగ్రతను బట్టి నీరు చల్లగా ఉంటుంది. అదే మట్టికుండల్లో మూడు రోజుల వంకు ఒకే మాదిరిగా చల్లగా ఉంటాయి. తరం మారినా.. జనం మారినా.. యుగం మారినప్పటికీ ఈ మట్టి కుండ ఆదరణ మాత్రం తగ్గటం లేదనే చెప్పొచ్చు. పేదవాడి ఫ్రిజ్ గా పేరొందిన కుండలు ఇప్పటికే పట్టణంలోని ప్రధాన కూడళ్లలో విరివిగా కనిపిస్తున్నాయి. ఎండలు విపరీతంగా పెరగడంతో కుండలకు భలే గిరాకీ పెరిగింది. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉండటంతో ఎక్కువ మంది కుండలు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. మట్టి కుండల్లో ఉన్న నీరు చల్లధనంతో పాటు మనసుకు ఆహ్లాదకరంగా ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు.

# అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:**

అంతరాష్ట్ర చెక్పోస్ట్ దగ్గర బుధవారం పాల్వంచ సీఐ వినయ్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున 50 వేలకు మించి నగదు పట్టికెళ్లకూడదని ఒకవేళ నగదు పట్టకెళ్లే అవసరం ఉంటే సరైన పత్రాలు చూపించి పట్టుకెళ్లాలని వివరించారు. అదనపు ఎస్ఐ లు నాగబిక్షం, ఏ సూబు, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ గాంధీని పరామర్శించిన బలరాం నాయక్



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 3, ప్రజాజ్యోతి:** గత 10 రోజులుగా తీవ్ర జ్వరం కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,బూర్గంపాహాడ్ మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీని బుధవారం మాజీ కేంద్రమంత్రి ,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిపోరిక బలరాం నాయక్ స్వగృహానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించి,యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొదటిసారి విచ్చేసిన బలరాం నాయక్ ని విజయ్ గాంధీ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

